S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE. GANAPAVARAM

# DEPARTMENT OF TELUGU

## MAHAKAVI GURAJADA APPARAO JAYANTHI 21.09.2024

గురజాడ వారి కన్యాశుల్కం భారతీయ సాహిత్యంలో ఓ మణిపూస స్థానిక శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ రోజు మహాకవి , ఆధునిక కవి , వ్యవహారిక భాషకు ఎనలేని సేవ చేసిన మహనీయులు గురజాడ వెంకట అప్పారావు గారి జయంతిని పురస్కరించుకొని తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ జయంతి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డాక్టర్ పి.నిర్మల కుమారి గారు అధ్యక్షత వహించి , విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గురజాడ అప్పారావు గారి కృషి , ఆయన రాసిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ అనే గేయం ఎప్పటికి మరువలేనిదన్నారు. IQAC కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ చైతన్య మాట్లాడుతూ వ్యవహారిక భాష వికాసానికి గురజాడ ఎంతో కృషి చేశారన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ జి వెంకటరమణ మాట్లాడుతూ గురజాడ రాసిన కన్యాశుల్కం భారతీయ సాహిత్యములో ఓ మణిపూసగా పేర్కొనవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు




**Dr.P.NIrmala KUmari Principal is speaking about the poem written bt Gurajada named Puttadi bomma Purnamma to students on 21st Sep 2024**




**Dr.CCCh.Chaitanya IQAC Coordinator is speaking about the poem written by Gurajada named Desabhakthi to the students on 21st Sep 2024**




**Dr.G.Venkata ramana HOD Dept of Telugu is speaking about the poet Gurajada Apparao and his contribution for the Society on 21st Sep 2024**



**Students attended to the meeting on 21st Sep-2024 in the smart class room.**

**PRESS CLIPPINGS:**

ABN ఆంధ్రజ్యోతి

# ఘనంగా 'గురజాడ' జయంతి వేడుకలు



భీమవరంలో తెలుగు ఉపాధ్యాయుడు సంధి ప్రేమరాజుకు సత్కారం

భీమవరం ఎడ్యుకేషన్/గణపవరం/భీమవరం టౌన్/పెంటపాడు/పాలకొల్లు, సెప్టెంబరు 21 : గురజాడ దేశ భక్తికి, జాతికి మేలుకొలుపు అని అనాకోడేరు డీఎన్నార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పాఠశాలలో మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. గణపవరం మండలం గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ నిర్మలకుమారి ఆధ్వర్యంలో, భీమవరం బీవీ రాజు పార్కులోని తెలుగు తల్లి విగ్రహం వద్ద అరసవల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహాకవి అప్పారావు జయంతి కార్యక్రమాన్ని రచయిత కలిగొట్ల గోపాలశర్మ, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి వబిలిశెట్టి రామకృష్ణ, డాక్టర్ కాకుమాని శ్రీనివాస్‌రావు. ట్రస్టు అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో, పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టీఎస్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో, పాలకొల్లు వీవర్స్ కాలనీ మున్సిపల్ ఎలిమెంట్రీ స్కూల్‌లో హెచ్ఎం ఆర్. భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో, డీఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రవిశంకర్ ఆధ్వర్యంలో అప్పారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తెలుగు వైతాళికుడు గురజాడ

**ప్రజాశక్తి - తణుకు**

దేశమంటే మట్టికాదోయి, దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటిన తెలుగు వైతాళికుడు గురజాడ అప్పారావని శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం చైర్మన్ పి.దక్షిణామూర్తి అన్నారు. శనివారం స్థానిక అమరవీరుల భవనంలో గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు రూపుమాపేందుకు గురజాడ ఎనలేని కృషి చేశారన్నారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కె.చంద్రప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను ఎదిరించిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ అని, కన్యాశుల్కం వంటి దురాచారాన్ని ప్రతిఘటిస్తూ గురజాడ రాసిన గొప్ప నాటకం కన్యాశుల్కం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.శేషుబాబు, బివిఆర్‌కె.ప్రసాద్, అక్కెళ్ల సుబ్రమణ్యం, ఉష, రామన మునిస్వామి, రంగారావు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య చరిత్రను ప్రభావితం చేసిన నన్నయ ఆద్యుడు అయితే, గురజాడ అప్పారావు ఆధునికుడని సాహితీ సామ్రాజ్యం అధ్యక్షులు తాడినాడ భాస్కరరావు అన్నారు. శనివారం సాహితీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో స్థానిక నెం 13 ప్రాథమిక పాఠశాలలో గురజాడ జయంతిని ఘనంగా నిర్వహించారు. విశ్రాంత అధ్యాపకులు కోట్ల సుందరరాజ్ మాట్లాడుతూ చైతన్య సుమాలు పూయించిన తెలుగు వెలుగు గురజాడ అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి గీతాలపై పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం విశ్రాంత అధ్యాపకులు కోట్ల సుందరరాజ్‌ను, స్కూల్ అధ్యాపకులు ఎస్.విమలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆదూరి రాజరాజేశ్వరి, కళ్యాణి, బంగారమ్మ, నాగవల్లి, ఉమామహేశ్వరి, సభ్యులు కెవిఎస్‌డి ప్రసాద్, మోహనరావు, అలంగీర్ బాషా, ఆర్‌వి.రామకృష్ణ పాల్గొన్నారు.

**ఘనంగా 162వ జయంతి**

**గణపవరం** : వ్యవహారిక భాషా వికాసానికి గురజాడ ఎంతో కృషి చేశారని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. శనివారం గురజాడ వెంకట అప్పారావు జయంతి సందర్భంగా స్థానిక కాలేజీలో జరిగిన కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గురజాడ రాసిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ గేయం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఆయన రచించిన కన్యాశుల్కం భారతీయ సాహిత్యంలో ఓ మణిపూసని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.చైతన్య, కె.వెంకటరమణ, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆకివీడు** : మహిళల పట్ల సమాజంలో ఉన్న వివక్షతను పారద్రోలడానికి కన్యాశుల్కం నాటకం ద్వారా ఎంతో ప్రచారం నిర్వహించిన సామాజిక సంఘ సంస్కర్త, రాజావిష్కర్తకి కృషిచేసిన త్యాగశీలి గురజాడ అప్పారావు అని బద్యా వచ్చిన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంతోష ఉదయ కుమారి అన్నారు. గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా మండలంలోని దుంపగడప ఎకెపిఎస్ జూనియర్ కళాశాల, బద్యా, డివైఎఫ్ఐ ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి అఖిల భారత మహిళా సంఘం పట్టణ కార్యదర్శి సంతోష ఉదయ కుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల వివక్షతను పారదోలడానికి కన్యాశుల్కం అనే నాటికను రచించారని అన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారన్నారు. డివైఎఫ్ఐ నాయకులు బొడ్డుపల్లి రాంబాబు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని, తెలుగు భాష వరవడిని ప్రపంచానికి చెప్పిన గొప్ప పండితులు గురజాడ అప్పారావు అన్నారు. కార్యక్రమంలో బద్యా నాయకులు ఎర్ర కృష్ణవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక అజమూరు గరువు ప్రాథమిక పాఠశాలలో గురజాడ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఎస్.నారాయణ విద్యార్థులకు గురజాడ చరిత్రను వివరించారు.

**పాలకొల్లు** : పాలకొల్లు ఎఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, ఆంగ్ల విభాగం వారి ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.కృష్ణ అధ్యక్షత వహించారు. గురజాడ అప్పారావు సేవలు కొనియాడారు.